05ATP28_05ATP28.qxd 28-03-2026 PM 11:01 Page 1



## సింహవాహనంపై దర్శనమిచ్చిన రంగనాథుడు

తాడిపత్రిఅర్బన్, మార్చి 28 ప్రభాతవార్త



సింహవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి

తాడిపత్రి మండలం ఆలూరులో వెలసిన రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథస్వామి సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుని పూజల్లో పాల్గొన్నారు. ఉదయం ఆలయంలో అర్చకులు సుబ్బారావు, రంగనాథ శర్మ, ఇంద్రకుమార్‌శర్మలు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి సింహవాహనంపై ఆలూరు గ్రామంలోని వీధుల్లో మేళతాళాల నడుమ అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ఒగేటి రంగనాయకులు, ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలూరు గ్రామపెద్ద తిరుపాల్‌రెడ్డి, ఆలయ సిబ్బంది కాశీ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శైలజానాథ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పెద్దారెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త



శైలజానాథ్‌కు మొక్క అందచేస్తున్న కేతిరెడ్డి పెద్దారెడ్డి

వైఎస్‌ఆర్‌సిపి శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ పుట్టినరోజు సందర్భంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా వైఎస్‌ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డితో కలిసి కేతిరెడ్డి పెద్దారెడ్డి శైలజానాథ్‌ను కలిసి పూలమొక్క అందచేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివాహానికి హాజరైన రమేష్‌రెడ్డి



వధూవరులతో రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పుట్లూరు రోడ్డులో వున్న ఏఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన వివాహానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు. అదేవిధంగా కృష్ణాపురం 4వరోడ్డులో నూతన గృహప్రవేశానికి రమేష్‌రెడ్డి హాజరయ్యారు.

## ఘనంగా శైలజానాథ్ జన్మదిన వేడుకలు




కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

పుట్లూరు, మార్చి 28 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలో శనివారం వైసిపి మండల కన్వీనర్ పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, వైసిపి శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ 61వ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి శైలజానాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం నాయకులు మిఠాయిలు పంచుకున్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, శింగనమల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి పిడప నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి, అనుబంధ విభాగ నాయకులు సురేష్‌రెడ్డి, భీమేష్‌రెడ్డి, బాబు, పవన్‌కుమార్, హరికృష్ణ, మల్లికార్జునరెడ్డి, బిసి సెల్ నారాయణస్వామి, నీలకంఠరెడ్డి, రైతు విభాగం రమణారెడ్డి, సీనియర్ నాయకులు శివారెడ్డి, సాంబశివారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పుట్లూరు మండల వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దినసరి సంత వేలం పాటను దక్కించుకున్న వెంకట కిషోర్

-పోటా పోటీలో రూ.84.46లక్షలతో కైవసం




వేలం పాట నిర్వహణలో పాల్గొన్న కమిషనర్ జస్వంతరావు

అనంతపురం మార్చి28 ప్రభాతవార్త

నగర పరిధిలో దినసరి సంత వసూలుకు వేలం పాటను శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించగా పోటా పోటీలో వెంకట కిషోర్ రూ.84.46లక్షలకు పాట పాడి 2026-27 సంవత్సరంకు కైవసం చేసుకున్నారు. ఈ పోటీలో వెంకట కిషోర్, నవ్యశ్రీ, విజయ్‌కుమార్‌లు నిబంధనల ప్రకారం ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనగా వెంకట కిషోర్ అత్యధికంగా వేలం పాటి దినసరి సంత మార్కెట్ వసూల్ టెండర్‌ను దక్కించుకున్నాడు. ఈ వేలం పాటను గత నెల నుంచి పలుమార్లు నిర్వహించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో వాయిదా పడుతూ వచ్చింది. ఈ వేలం పాటలో రెవెన్యూ అధికారులు పాల్గొనగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పర్యవేక్షణ నిర్వహించారు.

## 'స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర'కు భాగస్వాములుగా వ్యవహరించండి

-ఎస్‌ఏఎస్‌ఏ సమీక్షా సమావేశంలో కమిషనర్ ఎం.జస్వంతరావు



ఎస్‌ఏ, ఎస్‌ఏపై ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ జస్వంతరావు, ఎస్‌ఈ రాజశేఖర్ తదితరులు

అనంతపురం, మార్చి 28, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణలో భాగంగా మహిళా సంఘాలు భాగస్వాములుగా వ్యవహరించి ఇంటితో పాటు పరిసర ప్రాంతాలు పచ్చదనం వెదజల్లేలా కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు మెపా ్మ అధికారులకు, సిబ్బందికి సూచించారు. శనివారం స్థానిక నగరపాలక సంస్థ నూతన కౌన్సిల్ సమావేశపు హాలులో మెప్మా, పారిశుద్ధ్య విభాగపు అధికారులు, ఇంజనీరింగ్, హార్టికల్చర్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి నగర పరిశుభ్రత, పచ్చదనంకు చేపట్టాల్సిన విధి విధానాలను కమిషనర్ తెలియజేశారు. ఈ సమీక్షలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర (ఎస్‌ఏ, ఎస్‌ఏ)కు సంబంధించి మెప్మా సిబ్బందికి హోమ్ కంపోస్టింగ్ టెర్రస్ గార్డెన్, కిచెన్ గార్డెన్, సరు ్కలర్ ఎకానమీలపై ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నగర పరిశుభ్రత, పచ్చదనానికి మహిళలు కీలకంగా వ్యవహరించి విజయవంతం చేయాల్సిన బాధ్యత ఎంతైనా వుందన్నారు. అంతకమునుపు ఎస్‌ఏ,ఎస్‌ఏ అమలుపై మహిళా సంఘాలతో కమిషనర్‌తో పాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్‌తో పాటు ఇతర అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఈ షేకీర్ హుస్సేన్, ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహా, మెప్మా టిపిఆర్‌ఓ సుబ్బరాయుడు, కోఆర్డినేటర్లు, శానిటరీ ఎన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఎస్‌ఎల్‌ఎఫ్ రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లైన్ కనెక్షన్‌లు అమలులో భాగస్వాములై చైతన్యం చేయండి

-మెప్మా, శానిటేషన్‌ల సమావేశంలో కమిషనర్, డిఎస్‌ఓలు పిలుపు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్, డిఎస్‌ఓలు

అనంతపురం మార్చి28 ప్రభాతవార్త

నగరంలో థింక్ గ్యాస్ పైప్‌లైన్ కనెక్షన్‌లు ఏర్పాటులో మెప్మా, శానిటేషన్, కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు , ఎస్‌ఎల్‌ఎఫ్ రిసోర్స్ పర్సన్‌లు భాగస్వాములై నగర ప్రజలకు అనుమానాలు, అపోహాలను తొలగించి ప్రతి ఒక్కరికి కనెక్షన్ అందేలా చూడాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు, డిఎస్‌ఓ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నూతన కౌన్సిల్ సమావేశపు హాలులో ఇంటింటికి గ్యాస్ కనెక్షన్‌లు అమలుపై ప్రత్యేక సమావేశాన్ని వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషలాఫీసర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు థింక్ గ్యాస్ కోసం రిజిష్టర్ చేసుకున్న ప్రతి ఒక్కరికి కనెక్షన్ అందించాలని, ఆయా శాఖాల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధిగా వ్యవహరించి ప్రతి ఒక్కరికి కనెక్షన్ అందించేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహా, మెప్మా టిపిఆర్‌ఓ సుబ్బరాయుడు, కాటమయ్య, ఆయా విభాగాల అధికారులు, సిబ్బది పాల్గొన్నారు.

## 12వ పిఆర్సి కమిటీని వేసి ఐ.ఆర్ 29 ప్రకటించే వరకు ఉద్యమిస్తాం

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్య



అధికారుకలు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించే నిరాహార దీక్ష అనుమతి కోసం కలెక్టర్ కార్యాలయంలో ఏవో అలెగ్జాండర్‌కి, డిఎస్పి శ్రీనివాస్ రావుకి వినతి పత్రం అందజేయడం జరిగిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోటేశ్వరప్ప, ఈశ్వరయ్యలు తెలియజేశారు. గత ప్రభుత్వం 11వ పిఆర్సిలో ప్రతి ఉద్యోగికి తీవ్ర ఆర్థిక నష్టం కలిగించింది. సాధారణంగా హెచ్.ఆర్.ఏలు పెరుగుతూ ఉంటాయి కానీ గత ప్రభుత్వం నాలుగు శాతం కోత విధించిందన్నారు. అలాగే ఐ.ఆర్ 27 కంటే తక్కువ ఫిట్మెంట్ 23 ఇచ్చి తీవ్ర నష్టం ప్రతి ఉద్యోగికి జీవితకాలం ఆర్థిక నష్టాన్ని కోల్పోయేటట్లు చేసింది. అందుకే 12వ పిఆర్సి జూలై 2023 నుండి అమలు కావలసి ఉండగా ఇప్పటివరకు దాదాపు 30 నెలలపైబడి అయినా ఆర్థిక భారం లేని పిఆర్సి కమిటీని వేయకపోవడం చాలా అన్యాయమని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సకాలంలో ప్రభుత్వము నుండి వారికి రావలసిన మొత్తము సొమ్ము రాక బయట వారు వేళల్లో వడ్డీలు చెల్లించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు తీవ్ర ఒత్తిడికి గురి అయి అనారోగ్యం పాలు కావడం ద్వారా వారి కుటుంబాలు మనోవేదనకు, ఒత్తిడికి గురికావడం జరుగుతుందని ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, జిల్లా కార్యదర్శులు, అర్జున్, సుబ్బరాయుడు, చంద్రమోహన్, రాష్ట్ర కౌన్సిలర్‌లు గోవిందరాజులు, లింగమయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గంగాధర్, సీనియర్ నాయకులు కె.నాగేంద్ర, మండల నాయకులు ఓబులపతి, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తా నరసయ్యకు నివాళులు అర్పించిన డేగలకృష్ణమూర్తి



గుత్తానరసయ్య భౌతికయానికి నివాళులర్పిస్తున్న ముంటిమడుగుకేశవరెడ్డి.

శింగనమల మార్చి 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాయనవారిపల్లి మాజీ గ్రామ సర్పంచ్ గుత్తా నరసయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి. మాసులు చంద్రమోహన్. నాగముని. కోయగూర పెద్దన్న నాయన వారి పల్లి గ్రామానికి వెళ్లిగుత్తా నరసయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఏప్రిల్ 1న జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరాహార దీక్షను విజయవంతం చేయండి

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు




మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

కదిరి, మార్చి 28 ప్రభాతవార్త

12 పిఆర్‌సి కమిషన్ నియమించాలని, ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 1న చేపట్టే నిరాహార దీక్షను విజయవంతం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిలు మల్లికార్జున, రవివర్దన్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. వనివారం సాయంత్రం పట్టణంలోని రోడ్లు, భవనాల అతిథి గృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. 11 పిఆర్‌సి అమలుతోపాటు ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని గత రెండు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నప్పటికీ అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించి పూర్తి స్థాయిలో తమ సమస్యలు పరిష్కరించలేదన్నారు. ఉద్యోగులకు 12వ పిఆర్‌సి 1-7-2023 నుంచి అమలు కావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నా ఇంత వరకు 12వ పిఆర్‌సి కమిషన్‌ను నియమించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్ర నిరాశ ఉందన్నారు. సకాలంలో డిఎలు ఇవ్వకుండా వాయిదాలు వేయడం, పదవీ విరమణ అయిన వారికి 18 నెలలు కాలంగా గ్రాడ్యుటీ లీవ్, ఎన్‌కమ్స్ మెంట్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లలో అసంతృప్తి పెరగకుండా బడ్జెట్ సమావేశాల నాటికైనా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి లక్ష పోస్టు కార్డులతో పోస్టు చేసినప్పటికీ దాదాపు 15వేల మందితో ఫిబ్రవరి 17న విజయవాడలో ధర్నా చేసినప్పటికీ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించ లేదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ డిమాండ్ల పరిష్కారానికై యుటిఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఒక్కోరోజు చేపట్టిన నిరాహార దీక్షకు ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ దిమ్మెలు ధ్వంసం చేయడంపై స్టేషన్‌లో ఫిర్యాదు




పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న టిడిపి నాయకులు

కదిరి, మార్చి 28 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగులలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ దిమ్మెలను ధ్వంసం చేసిన వైసిపి అల్లరి మూకలపై చర్యలు తీసుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో సిఐ డివి.నారాయణరెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటాగులలోని 2, 36 వార్డుల్లో తెలుగుదేశం పార్టీ దిమ్మెలను ఏర్పాటు చేశామని, వైసిపికి చెందిన అల్లరి మూకలు వైసిపి జిల్లా కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మహ్మద్ హుస్సేన్, సురేష్‌రెడ్డిల ప్రోద్భలంతో దిమ్మెలను ధ్వంసం చేశారని టిడిపి నాయకులు ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో చింత రమణ, హరి, గంగరాజు, ప్రకాష్, రమేష్‌బాబు, హైదర్‌వలి, రాజేష్, జెఎస్.మన్సూర్‌లు పాల్గొన్నారు.

## బాధితకుటుంబాన్ని పరామర్శించిన కన్వీనర్

నల్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందజేస్తున్న మండల కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డి.

మండల పరిధిలోని ఉబిచెర్ల గ్రామ పంచాయతీ నడిమిపల్లి హరిజన వాడకు చెందిన వైయస్సార్సిపి నాయకులు ఈతోడు ఈశ్వరప్ప తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న నల్లచెరువు మండల వైయస్సార్సిపి పార్టీ కన్వీనర్ శ్రీ మండెం రవికుమార్ రెడ్డి నడిమి పల్లి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంభ సభ్యులను పరామర్శించి కదిరి నియోజకవర్గం వైసీపీ పార్టీ సమన్వయ కర్త శ్రీ బి ఎస్ మక్బూల్ అహమ్మద్ ఆదేశాను ప్రకారం మృతుడి కుటుంభ సభ్యులకు రూ. 10000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. మృతుడి కుటుంభ సభ్యులను పరామర్శించిన వారిలో వైయస్సార్ సిపి పార్టీ సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీటీసీ నరసింహారెడ్డి, చంద్రా రెడ్డి, రఘునాథ్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, రాంమోహన్ రెడ్డి, ఈతోడు వెంకటరమణ పలువురు వైయస్సార్సిపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన అనంతపురం టిడిపి నాయకులు రాయల్ మురళీ

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో



నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న రాయల్ మురళీ

చరిత్రలో అమరావతి రాజధానిగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిన శుభ సందర్భంగా గుంటూరు జిల్లా వెలగపూడిలో అసెంబ్లీ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు అనంతపురం జిల్లా టీడీపీ నేత రాయల్ మురళీ కృతజ్ఞతలు తెలియజేశారు. నారాలోకేష్‌బాబుతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర శాసనసభ్యులకు రాష్ట్ర మంత్రులకు అందరికీ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.

## ఐదు మందిపై కేసు నమోదు

కదిరి, మార్చి 28 ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగులలో తెలుగుదేశం పార్టీ దిమ్మెలను ధ్వంసం చేసిన కేసులో ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు కుటాగుల గ్రామానికి చెందిన చింత వెంకటరమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. కుటాగుల ఎస్సీ కాలనీ, ఆటో స్టాండ్ గ్రామ ప్రవేశ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన దిమ్మెలను అదే గ్రామానికి చెందిన కెవి.ప్రణీత్‌రెడ్డి, కె.మహ్మద్‌హుస్సేన్‌ల ప్రోద్భలంతో అదే గ్రామానికి చెందిన చక్క శివశంకర్, పవన్‌కుమార్‌రెడ్డి, పుట్టుక అశోక్‌కుమార్, మరికొంత మంది వ్యక్తులు కలిసి ఉద్దేశ్య పూర్వకంగా ధ్వంసం చేసినట్లు ఫిర్యాదు చేశారన్నారు. వారి ఫిర్యాదు మేరకు ఐదు మందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. ప్రశాంతమైన కదిరిలో ఎలాంటి శాంతి భద్రతలకు భంగం కలిగించకుండా ఉండాలని, పార్టీల విషయంలో, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే చర్యలు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## వడ్డే ఓబన్న విగ్రహం నిర్మాణ కోసం భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు

నల్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త

మండలం కేంద్రంలోని స్థానిక బస్టాండ్ మూడు రోడ్ల ఆవరణంలో మండల కన్వీనర్ రాజశేఖర్ బాబు, ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి వడ్డే ఓబన్న విగ్రహ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డే ఓబన్న ఆశయ సాధన కోసం బైరా నరసింహారెడ్డి కి బంటుగా ఉంటూ బ్రిటీష్ వారిని ఎదిరించి న నాయకుడు ఏకైక నాయకుడు వడ్డే ఓబన్న అని ఊరు వాడ ఆయన విగ్రహాలు నిర్మిస్తున్నారని మన దేశం కోసం ఎంతో కృషిచేసి ధైర్యసహాసాలుతో పోరాడిన మహాన మహానీయుడు ఓబన్న ఆని ఆయనకు ఈరోజు మండలంలో ఓబన్న విగ్రహం పెట్టడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు, సహకార సంఘం అధ్యక్షులు కుండా వెంకట రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జక్కా లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీపీ మాబుసాహెబ్, అబ్దుల్ ఖాదర్, నాగభూషణ నాయుడు, దశరథ రామయ్య నాయుడు, దేవేంద్ర నరసింహ రెడ్డి , వడ్డెర సంఘం అధ్యక్షులు ఉ త్తన్న, మండల అధ్యక్షులు తిరుపాల్ వెంకటేష్, శంకర్, ఆనంద, ధర్మ శీన, రమణ ,శ్రీనివాసులు, వడ్డెర సంఘం నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## విష్ణువర్ధన్ రెడ్డి కలిసిన మండల బిజెపి నాయకులు



విష్ణువర్ధన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల బిజెపి నాయకులు

నల్లచెరువు మార్చి 28 ప్రభాతవార్త

నల్లచెరువు మండల కేంద్రంలోని మండల బిజెపి నాయకులు కార్యకర్తలు కలిసి జాతీయ కౌన్సిలర్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి రాకతో తనకల్లు మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ఒక ముస్లిం అతను అయోధ్యలో నిర్మించిన సీతారాముల దేవస్థానమునకు అక్కడ నిర్మించడంతో పూజా కార్యక్రమానికి బయలుదేరుతున్న సందర్భంగా. నల్లచెరువు మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో సన్మానించి పలకరించి స్వాగతం పలికారు వీరి వెంట సుదర్శన్, వెంకటేశు, చంటి, భైరవ ప్రసాద్, మైనార్టీ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, డి ఎల్ ఆంజనేయులు, మండల అధ్యక్షులు కమ్మల వేమనారాయణ, కేసీ వెంకటనారాయణ, పిటి ఆంజనేయులు ,వై రఘునాథ రెడ్డి, డి రఘునాథ్ రెడ్డి, సీఎం గంగులప్ప, వేమయ్య, శంకరాచారి, గణేష్ నాయక్, రెడ్డప్ప, రవి, ధర్మసేన, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు,

## నేడు మామిళ్ళకుంట్లపల్లిలో ఉట్లమాను ఉత్సవం

ఓబుళదేవరచెరువు, మార్చి 28, ప్రభాతవార్త



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మామిళ్ళకుంట్లపల్లిలో నేడు (ఆదివారం మధ్యాహ్నం) ఉట్లమాను పరుష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. గ్రామంలో మూడు రోజులుగా శ్రీరామనవమి వేడుకలు గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా చేపట్టారు. అందులో భాగంగా రెండవ రోజు శనివారం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో అఖండ రామ భజన కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించారు. ఆదివారం ఉట్ల మాను పరుష కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించే విధంగా గ్రామస్తులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీ రామ భక్తులు ,అభిమానులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఈ ఉట్లమాన పరుష కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఘనంగా శైలజానాథ్ పుట్టిన రోజువేడుకలు



కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు

శింగనమల మార్చి 28 ప్రభాతవార్త

మాజీ మంత్రి నియోజకవర్గ సమన్వయకర్త డా.సాకే శైలజానాథ్ పుట్టిన రోజు వేడుకలు శింగనమల మండల కేంద్రంలోశనివారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఆలమూరు పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు ముందుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దాసరి వెంకటరమణ. వెంకటరమణ ఉల్లికల్లు వెంకటనారాయణ. దిద్దుకుంట భాస్కర్ రెడ్డి. శివమ్మ. బెస్త గోపాల్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'బయో గ్యాస్ ప్లాంట్' స్థల సేకరణకు స్థల పరిశీలన

-కమిషనర్‌తో పాటు ఇంజనీరింగ్ అధికారులు బిజీ బిజీ

అనంతపురం మార్చి 28 ప్రభాతవార్త

నగర పరిధిలో కంప్రెస్ట్ బయోగ్యాస్ ప్లాంట్ (సిబిజి) ఏర్పాటులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావుతో పాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ బృందంతో భారత్ పెట్రోలియం కార్పొరేషన్(బిపిసిఎల్) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తో కలిసి శనివారం కంపోస్టు యార్డు, ఎస్‌ఎస్ ట్యాంకు, పండమేరు ప్రాంతాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశాల మేరకు సిబిజి ప్లాంటు ఏర్పాటుకు స్థల సేకరణపై క్షుణ్ణంగా పరిశీలించి, ప్లాంటు స్థాపనకు అవసరమౌన మౌళిక వసతులు, పాటించాల్సిన నియమనిబంధనలుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఈఈ షాకీర్ హుసేన్, బిపిసిఎల్ తరపున సిద్ధార్థ మెరుకర్, అసిస్టెంట్ ఇంజనీర్లు సాయినాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్లాంట్ ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్న కమిషనర్ తదితర అధికారులు

06ATP27_06ATP27.qxd 28-03-2026 PM 10:18 Page 1



# మండలంలోని పలు గ్రామాల్లో వనభోజనాలు

బత్తలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



గంటాపురంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలతో పాటు వసికేరప్పస్వామిని వనభోజనాలు తీసుకువెళ్లిన గ్రామస్తులు

మండలంలోని పలు గ్రామాల్లో శనివారం గ్రామస్తులు వనభోజనాలకు వెళ్లారు. శ్రీరామనవమి పండుగ అనంతరం మరుసటి దినం వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. మండలంలోని గుమ్మల్లకుంట, అప్పరాచెరువు, వేల్పుమడుగు, లింగారెడ్డిపల్లి, సంజీవపురం, ఎం.చెర్లోపల్లి, అనంతసాగరం గ్రామాల్లో ప్రతి ఒక్కరూ చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఇళ్లకు తాళాలు వేసి అందరూ గ్రామంలోని వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చెట్ల కిందనే రోజంతా గడిపారు. బావుల వద్ద పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అక్కడే వంటలు చేసుకుని విందు ఆరగించారు. అక్కడ బంధువులు, స్నేహితులతో కలిసి కాలక్షేపం చేశారు. ఆటలు, ఊయ్యాల ఊగుతూ కేరింతలు కొట్టారు. టెంకాయలు, చీనీ కాయలు విసురుతూ పందాలు ఆడారు. అనంతరం సాయంత్రం అందరూ గ్రామంలో ఏర్పాటు చేసిన తోరణం కింద ఇళ్లకు చేరుకున్నారు. గ్రామాల్లోని దేవులకు నారికేళాలను సమర్పించారు. దీంతో ఆయా గ్రామాల్లో మంచి జరుగుతుందని గ్రామస్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి భూమి పూజ

బత్తలపల్లి, మార్చి 28 ప్రభాతవార్త



ఆలయ నిర్మాణానికి వాస్తు పూజ నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ సత్యనారాయణ

మండల కేంద్రమైన బత్తలపల్లిలో షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులు భూమి పూజ నిర్వహించారు. శనివారం బత్తలపల్లి లోని అనంతపురం రోడ్డుకు గల అంగన్వాడీ కేంద్రం సమీపంలో షిర్డీసాయి బాబా ఆలయ నిర్మాణానికి మాజీ ఎంపీపీ జక్కంపూటి సత్యనారాయణ ఆధ్వర్యంలో వాస్తు పూజ. భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ బత్తలపల్లిలో గత కొన్నేళ్లుగా షిర్డీసాయిబాబాను పాత తహసీల్దార్ కార్యాలయంలో విగ్రహం ఏర్పాటుచేసుకుని పూజలందుకుంటున్నట్లు తెలిపారు. భక్తులు పెరిగిపోవడంతో సొంతంగా ఆలయాన్ని నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ మేరకు అనంతపురం రోడ్డులోని సబ్ స్టేషన్ సమీపంలో నిర్మించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. గ్రామ పెద్దలు. ప్రజలందరీ ఆమోదంతో అందులో ఆలయం నిర్మించాలని వేదపండితులు మంజునాథశర్మచే పూజా కార్యక్రమాలను చేపట్టారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కమిటి సభ్యులు కోరారు. ఈ కార్యక్రమాలలో విశ్రాంత ఐఎఫ్ఎస్(ఇండియన్ ఫారెన్ సర్వీసు అధికారి) రోమిల్, అనిల్, కమిటి సభ్యులు జక్కంపూడి సత్యనారాయణ, జక్కంపూటి నాగభూషణ, మదనాపు కొండన్న, ప్లాట్ల నారాయణస్వామి, అయ్యప్ప, నెట్టెం నాయుడు. నెట్టెం రామాంజనేయులు, వరిమడుగు దర్మేంద్ర, గీతారెడ్డి, యశోదమ్మ. అశ్వరమ్మ. బేల్దారి అక్కిం నరసింహులు, త్రిమూర్తి, కుమ్మర సాంబశివ రామాపురం చలపతి తదితరులు పాల్గొన్నారు.

# వేపులపర్తిలో వారపు సంత వేలం

బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలంలోని వేపులపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం నందు వేపులపర్తి గ్రామానికి సంబంధించినటువంటి వారపు సంతను డిప్యూటీ ఎంపీడీవో యోగేష్ ఆధ్వర్యంలో సర్పంచ్ రంగప్ప గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ వారపు సంత వేలం పాటలో వన్నప్ప గారి వన్నప్ప రూ 94000 వేల పాటతో వారపు సంతను 2026 27 ఆర్థిక సంవత్సరానికి దక్కించుకోవడం జరిగింది. ఈ వేలం పాటలో డిప్యూటీ ఎంపీడీవో యోగేష్, సర్పంచ్ రంగప్ప, ఎంపీటీసీ బుసప్ప, పంచాయతీ అభివృద్ధి అధికారి వరలక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఉరవకొండలో బాల్య వివాహంపై సీడీపీవో బృందం విచారణ

-అలాంటిదేమీ లేదని స్పష్టం చేసిన బాలిక కుటుంబం



బాల్య వివాహాలవల్ల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి బృందం

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని 5వ వార్డులో 9వ తరగతి చదువుతున్న ఒక మైనర్ బాలికకు వివాహం చేయనున్నారన్న సమచారంతో శనివారం ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి బృందం విచారణ చేపట్టింది. మైనర్ బాలికకు ఆమె కుటుంబ సభ్యులు వివాహం తలపెట్టారని వచ్చిన సమాచారాన్ని 1098 అధికారులు స్థానిక ఐసీడీఎస్ అధికారులకు తెలియజేశారు. ఈ క్రమంలో సీడీపీవో బృందం బాలిక ఇంటికి వెళ్లి విచారించి బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి నుండి రాతపూర్వకంగా వివరణ తీసుకున్నారు. తాము తమ కుమార్తెకు బాల్య వివాహం తలపెట్టలేదని అది అభియోగం మాత్రమేనని ఖండించారు. తాము తమ కుమార్తెకు మైనార్టీ తీరిన తరువాతే వివాహం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రాజేశ్వరి, మహిళా పోలీస్ కె.సి.రాధ తదితరులు ఉన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు - ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ

పరిగి మార్చి 28(ప్రభాత వార్త):

సత్య సాయి జిల్లా పరిగి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్లయాజమాన్యాలతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల కోసం మాత్రమే మట్టి తరలింపునకు అనుమతులు ఇస్తామని స్పష్టం చేశారు. తహసీల్దార్ లెటర్ ద్వారా ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతి తీసుకుని మాత్రమే మట్టితరలించాలన్నారు. కేవలం నల్లమట్టి, ఒండ్రుమట్టి మాత్రమే అనుమతించబడుతుందని, గరిష్టంగా మూడు అడుగులలోతు వరకు మాత్రమే తవ్వాలని సూచించారు. అనుమతి తీసుకున్న ప్రాంతాలను పరిశీలించి, ఎంత మట్టి తవ్వారో కూడా తనిఖీ చేస్తామని తెలిపారు. చెరువు కట్టల దగ్గర ఎట్టి పరిస్థితుల్లోనూ తవ్వకాలు చేయకూడదని హెచ్చరించారు. అనుమతి లేకుండా చెరువుల నుంచి మట్టి తరలిస్తే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. గతంలో కూడా అక్రమంగా మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకున్నట్లు గుర్తుచేశారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిడిఓ రామకృష్ణయ్య, తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎస్ఐ రంగడు యాదవ్, మండల కన్వీనర్ గోవిందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని విజయవంతం చేద్దాం

మడకశిర మార్చి : 28 ప్రభాతవార్త:



మాట్లాడుతున్న శివ రామకృష్ణ

మండల పరిధి లోని వైబిహల్లి గ్రామస్తుల ముఖ్యంగా ఉపాధ్యాయుడు రంగనాథ్ మరియు జయరాం ల ఆహ్వానం మేరకు హైకోర్టు న్యాయవాది బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ తన బృందంతో వైబిహల్లి గ్రామాన్ని సందర్శించి ఆర్డిటి కమిటీ కమ్యూనిటీ హాల్ నందు గ్రామస్తుల సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ వైబిహల్లి గ్రామంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గర్వంగా ఉందని బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భవిష్యత్ తరాలు వారికి విగ్రహ రూపంలో ఒక చైతన్య జ్యోతి వలె వెలుగునిచ్చే సూర్యుడని ఈదేశంలో దళితులు చీకట్లోబతుకుతున్న కాలంలో ఒక సాధారణ దళిత కుటుంబంలో జన్మించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తను మరణించేనాటికి భారతదేశంలోనే కాకుండాప్రపంచమే మహనీయునిగా కీర్తించే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవించాడని కోట్లాది అభిమానుల హృదయాల్లో కొలువైన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కావున అటువంటి మహనీయుని జయంతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా జరుపుకోవడమే కాకుండా మహనీయుని ఆశయాలను ముందుకు తీసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అంతేకాకుండా మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలలగన్న సమాజాన్ని నిర్మించాలంటే ప్రతి ఒక్క బహుజన బిడ్డ ఉన్నత విద్యను అభ్యసించి సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఉన్నత స్థానాన్ని చేరుకున్నప్పుడే ఈ దేశంలో సామాజిక న్యాయం సమాన హక్కుల సాధ్యమవుతాయని అప్పుడే అంబేద్కర్ కలలు కన్న సమాజంనిర్మించడానికి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా శివరామ కృష్ణ తెలిపారు. ఈకార్యక్రమంలో చైతన్యవేదిక ప్రధానకార్యదర్శి పెనుగొండ రవికుమార్ రాయలసీమ ఉపాధ్యక్షుడు చల్లపల్లి ఈశ్వర్, మడకశిర నియోజకవర్గ నాయకులు ఎల్లోటి హనుమంతు, పెనుగొండ నియోజకవర్గం ప్రచార కార్యదర్శి ఎన్మోదిరెడ్డిపల్లి సురేష్, గౌరవ సభ్యులు చల్లపల్లి తిప్పన్న, ఎల్లోటి అనిల్ మరియు వైబిహల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు హుండీ ఆదాయం లెక్కింపు

వజ్రకరూరు మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని జరుట్ల రాంపురం లోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ జరుట్ల రామలింగేశ్వరస్వామి దేవస్థానముకు చెందిన హుండీ ఆదాయాన్ని నేడు ఉదయం 11.00 గంటలకు లెక్కించనున్నట్లు ఆలయ కార్య కార్య నిర్వాహణాధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. మహాశివరాత్రి, కార్తీక మాసము, శ్రావణమాసం పర్వదినాలతో పాటు ఇతర దినాలలో ఆలయానికి విచ్చేసిన భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను భక్తులు ,గ్రామపెద్దలు ,దేవాదాయశాఖ అర్చకుల అధ్వర్యంలో తెరిచి లెక్కించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు,గ్రామ ప్రజలు హుండీ లెక్కింపులో పాల్గొనవచ్చన్నారు. భక్తులు పంచి, పై పంచి ధరించి రావాలన్నారు.

# పాల్తూరులో కాలిపోయిన గడ్డివాములను పరిశీలించిన డీఎస్పీ

-కుట్ర కోణం ఏమైనా ఉందా అన్న విషయమై బాధిత రైతులతో విచారణ

-కాలిపోయిన గడ్డివాముల నుండి నమూనాలు సేకరించిన క్లూస్ టీం



పాల్తూరులో కాలిపోయిన గడ్డివాములను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



నమూనాలు సేకరిస్తున్న క్లూస్ టీం సభ్యులు

ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయిన గడ్డివాములను శనివారం గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు పరిశీలించారు. గ్రామంలోని20మంది రైతులకు సంబంధించిన దాదాపు 20 లక్షల రూపాయలు విలువైన 22 గడ్డివాములు దగ్ధమైన ఘటనలో ఏదైనా కుట్ర కోణం ఉందా లేక ప్రమాదమా అన్న విషయమైన ఆయన బాధిత రైతులతో



బాధిత రైతులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

మాట్లాడి తెలుసుకున్నారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా గడ్డివాములకు నిప్పు పెట్టి ఉంటారా అని రైతులను అడగ్గా తమకు ఎవరిపైనా అనుమానం లేదని ప్రమాదమే జరిగుంటుందని రైతులు స్పష్టం చేశారు. కాగా ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమైన క్రమంలో రంగంలోకి దిగిన క్లూస్ టీం గడ్డివాములు దగ్ధమైన ప్రదేశంలో పలు ఆధారాలను సేకరించింది. వాటిని ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కాగా బాధిత రైతుల పిర్యాదు మేరకు పాల్తూరు పోలీసులు గడ్డివాములు దగ్ధం కావడానికి ప్రమాదమే కారణమని కేసు నమోదు చేశారు. డీఎస్పీ వెంట ఉరవకొండ యుపీఎస్ సీఐ మహానంది, పాల్తూరు ఎస్ఐ మురహరి సిబ్బంది ఉన్నారు.

# ఉరవకొండ చేనేతలకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం అభినందనీయం

-కారుపోతుల రమేష్‌బాబు, పుల్లా హరిప్రసాద్‌ను సన్మానించిన దేవాంగ సంక్షేమ సంఘం



నవదుర్గ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కారుపోతుల రమేష్‌బాబు, పుల్లా హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

ఉరవకొండ చేనేతలకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కటికం మల్లేష్, గౌరవాధ్యక్షులు కొమ్మసాని బాలచంద్ర, మిడతల నాగభూషణం, రెడ్డి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రెడ్డి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్, ఉప కార్యదర్శి నిమ్మల ప్రసాద్, కోశాధికారి కొత్త దామోదర్, ఉప కోశాధికారి సాదు శ్రీనివాసులు కొనియాడారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మెచ్చుకొని ధరించిన బార్డర్ విత్ టెంపుల్ కుట్టు పట్టు చీరను ఉత్పత్తి చేసిన పట్టణంలోని నవదుర్గ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి, విక్రయ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కారుపోతుల రమేష్‌బాబు, పుల్లా హరి ప్రసాద్‌ను శనివారం సాయంత్రం స్థానిక రామలింగ చౌడేశ్వరిదేవి దేవాంగ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో షాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయం తరువాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే రెండో ప్రధాన పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమకు పునర్జీవం పోయడానికి చేనేత కార్మికులు కృషి చేయాలన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని నూతన డిజైన్లతో వస్త్రాలను ఉత్పత్తిచేసి చేనేత పరిశ్రమకు కీర్తిప్రతిష్టలను మరింత పెంచాలని కోరారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరిన్ని మంచి డిజైన్లతో వస్త్రాలను ఉత్పత్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు చిట్టా రఘు, సూరి, చెంగల మోహన్, చలపతి, నున్నా సురేష్, ఆర్.సి.ప్రసాద్, కొత్త జయనరసింహ, ప్రసాద్, ధనుంజయ, సంజీవ, మురళి తదితరులు పాల్గొన్నారు.

# రక్షంద జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

-పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త



కమిషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ముందస్తు అడ్మిషన్ల ప్రచారానికి పట్టణంలో విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్న రక్షంద జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నియోజకవర్గ కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కళాశాల యాజమాన్యం ముందస్తు అడ్మిషన్లను సేకరిస్తోందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా పట్టణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు భరత్, మధు, రాజ్‌కుమార్, కమల్ తదితరులు వున్నారు.

# ప్రారంభమైన వలస మారెమ్మ దేవి పెద్ద జాతర ఉత్సవాలు

అమరాపురం మార్చి 28ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో మారమ్మ దేవత దృశ్యం

మండలపరిదిలోని వలస గ్రామంలో వెలసిన శ్రీ మారమ్మ దేవి జాతర మహోత్సవం నేటి నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జి ఎన్ తిప్పేస్వామి, పిబి బసవరాజప్ప, డి దాసప్ప, జి ఆర్ వెంకటచలపతి, ఎన్ తమన్న, కె విశ్వేశ్వరప్ప, ఎల్ వీరేష్ బాబు ఎం సీతారామప్ప, పీహెచ్ హనుమంతరాయ తదితరులు తెలిపారు. వలస, విరపసముద్రం, నడులుడం గ్రామ ప్రముఖులు, ప్రజల సమక్షంలో శనివారం ఆంజనేయస్వామి ఉత్సవం ద్వారా ప్రారంభమై, ఆంజనేయ స్వామికి అభిషేకం అర్చనలు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ మరియు గ్రామస్తులు మరియు యువకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.

# మదాపురం గ్రామంలో లీగల్ క్యాంపు

రామగిరి, మార్చి 28 ప్రభాతవార్త



మదాపురం గ్రామంలో లీగల్ క్యాంపు నిర్వహిస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సహకారంతో ప్రతిభా వికలాంగుల సొసైటీ ఆధ్వర్యంలో రామగిరి మండలం మదాపురం గ్రామంలో లీగల్ క్యాంపును నిర్వహించినిరీ।. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, వికలాంగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వికలాంగుల చట్టాలు, మేనరిక వివాహాలు వారు పడుతున్న బాధలు గురించి సంఘంపైన అవగాహనా నాటికను నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 50 మంది సభ్యులు పాల్గొన్నారు. అలాగే సొసైటీ దినివీ నరసింహ, సిఇఓ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం

-భక్తులు, పర్యాటకులతో కిటకిటలాడిన ఆలయం

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



పెన్నహోబిళంలో జరిగిన లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

ఉరవకొండ మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో కొలువైన లక్ష్మీనరసింహస్వామి ప్రాకారోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం చైత్ర శుద్ధ దశమి శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వాహణ అధికారి సి.యన్.తిరుమలరెడ్డి పర్యవేక్షణలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణ నిర్వహించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండే కాకుండా జిల్లా నలుమూలలు, కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున క్షేత్రానికి తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీతారమ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకల్లో వైసీపీ శ్రేణులు పాల్గొనకండి

వైసీపీ నాయకులు, కార్యకర్తలు మీద అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు

వైయస్సార్ సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి మార్చి 28 (ప్రభాతవార్త)



మాట్లాడుతున్న తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి మండల కేంద్రంలో మార్చి 27 వ తేదీ నుండి ఏప్రిల్ 2 వ తేదీ వరకు జరిగే శ్రీ లక్ష్మీతారమ చెన్నకేశవ స్వామి రథోత్సవ వేడుకలకు తాడిమర్రి పోలీసులు అనుమతి నిరాకరించడం వలన తాడిమర్రి గ్రామ మరియు మండల వైసీపీ శ్రేణులు ఎవరు రథోత్సవ వేడుకలలో పాల్గొనవద్దని వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నో ఏళ్ల తరబడి మన ఆధ్వర్యంలోనే రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేవని కానీ ఈ ఏడాది అధికార పార్టీ ఒత్తిడి వలన ఉత్సవాలు నిర్వహించేందుకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో వేడుకలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వము దేవుళ్ళ మీద రాజకీయాలు చేయడం మంచిది కాదని హితువు పలికారు. కావున ఈ వేడుకలకు వైసిపి శ్రేణులు ఎవరు హాజరు కాకూడదని నిర్ణయించుకున్నామన్నారు. వేడుకలలో పాల్గొనే వైసీపీ నాయకులు, కార్యకర్తల మీద కూటమి నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయించి జైలు పాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. అందువలన వైసీపీ శ్రేణులు ఎట్టి పరిస్థితిలో వేడుకలకు హాజరు కాకుండా దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నట్టు తెలిపారు. రథోత్సవ వేడుకలు విజయవంతంగా జరగాలంటే పాత కేసుల్లో ఉన్న నేరస్తులందరి నీ ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా పక్షపాత ధోరణి లేకుండా బైండోవర్ చేసి పోలీసు వారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిపించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. రథోత్సవ వేడుకల్లో భాగంగా రైతు సంబరాలు (బండలాగుడు పోటీలు) చెక్కభజన, పౌరాణిక నాటకం, వంటి అనేక కార్యక్రమాలను రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు.

కనగానపల్లి మార్చి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్(ఏవో) కే.టీ. శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులచే గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కే.టీ. శ్రీధర్ శర్మ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రోజును "స్వచ్ఛ ఆంధ్ర డే"గా ప్రభుత్వం అమలు చేస్తోందని ఇందులో ప్రభుత్వ సంస్థల్లో నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం మరియు ప్రజల భాగస్వామ్యాన్ని చేయడం. మార్చి 2026 థీమ్ "జీరో వేస్ట్ ఇన్‌స్టిట్యూషన్స్". ఈ భావన ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్ళకు వర్తించినప్పటికీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు మరియు ఇతర సంస్థలు కూడా అవసరమైన చర్యలు తీసుకొని జీరో వేస్ట్ సంస్థలుగా ప్రతి సంస్థ కింది విషయాలను పాటించాలి. ఎస్ డబ్ల్యూ ఎం నియమాలు 2026 ప్రకారం వ్యర్థాలను 100 మూలంలోనే వేరు చేయడం (తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు). తడి వ్యర్థాలను కంపోస్టింగ్ లేదా బయోగ్యాస్ యూనిట్ల ద్వారా సంస్థలోనే ప్రాసెస్ చేయడం. పొడి వ్యర్థాలను శానిటేషన్ సిబ్బంది లేదా అనుమతిప్రాప్త రీసైక్లర్లకు అందించడం చెత్త వేయడం మరియు మిక్స్ చేసిన వ్యర్థాల పారవేయడం పూర్తిగా నిలిపివేయడం. పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలు ఉపయోగించడం మరియు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గించడం ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం చిట్ర ఓబుళపతి, పిడిఓలు జయచంద్ర, పసుపుల కరుణాకర్, ఏపీఎం హేమలత, ఆర్డబ్ల్యూఎస్ సి ఓ తిరుపాలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పది బయోలాజికల్ సైన్స్ పరీక్షకి 264 మంది విద్యార్థులు గైర్హాజరు..

కొత్తచెరువు మార్చి 28 ప్రభాతవార్త

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం నిర్వహించిన బయాలజికల్ సైన్స్ పరీక్షకి 264 మంది విద్యార్థులు గైరహాజరయ్యారని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు ఈ మేరకు జిల్లాలో 107 పరీక్ష కేంద్రాల్లో 22089 మంది విద్యార్థులు బయాలజికల్ సైన్స్ పరీక్ష రాయవలసి ఉండగా వారిలో21825 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు264 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరు నమోదు 98.80 శాతం నమోదు కావడం జరిగింది అలాగే ఓపెన్ టెన్త్ పరీక్ష కి 27 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా వారిలో 17 మంది విద్యార్థులు పరీక్ష కి హాజరయ్యారు 10 విద్యార్థులు పరీక్షకి గైరహాజరయ్యారు. హాజరు నమోదు శాతం 62.96గా నమోదైనది.

# నేడు టిడిపి ఆవిర్భావ టిడిపి శ్రేణులు దినోత్సవానికి తరలిరండి

అమరాపురం మార్చి 28 ప్రభాతవార్త



టిడిపి మండల కన్వీనర్ దృశ్యం

అమరాపురంతెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు44 వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం శుభ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండలంలో ప్రతి పంచాయతీ నందు ఉదయం 8 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ చేయవలసిందిగా టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజు కోరారు. అనంతరం అమరాపురం మండల కేంద్రానికి 9 గంటలకు ఎన్టీఆర్ విగ్రహం వద్దకు తరలివచ్చి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని అనంతరం కార్యక్రమాన్ని ముగించుకొని మడకశిర ఎమ్మెల్యేక్యాంప్ ఆఫీస్ నందు జరుగు తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా జరుగు కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ లీడర్ల కార్యకర్తలు ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు

# వైభవంగా సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు

అమరాపురం మార్చి 28 ప్రభాతవార్త



సీతారామ కళ్యాణోత్సవం దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని పురాతన చరిత్ర కలిగిన ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు శనివారం సీతారామ కళ్యాణోత్సవ వేడుకలను ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు భరత్ రాజు, రాఘవేంద్రగుప్తా, బి.రాజకుమార్, అమర్నాథ్తదితరులు కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్యసంఘంఆధ్వర్యంలో వైభవంగా కళ్యాణోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సీతారాములు మరియు లక్ష్మణ సమేత విగ్రహాలను ప్రతిష్ఠించి కళ్యాణోత్సవవేడుకలను నిర్వహించి విశేషపూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గుప్తా, రామ్నాథ్, అశోక్కుమార్, శ్రీధర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ ప్రాంగణంలో నిర్వహించారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఆంధ్రపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం,మార్చ్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రలోని మండల పరిషత్ కార్యలయం నందు స్వర్ణఆంధ్ర స్వచ్ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ నిర్వహించారు ఈసందర్బంగా ఎంపీ డి ఓ ప్రసంగిస్తు ప్రభుత్వ ఆదేశాల గ్రామాలనుస్వర్ణ ఆంధ్ర స్వచ్ ఆంధ్రలో బా గంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియ చేసారు ఈకార్యక్రమంలో ఎంపీ డిఓ కార్యాలయం స్నిబ్బది పాల్గొన్నారు

# ఏప్రిల్,5,6తేదీలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు..!



వాలీబాల్ పోటీల కరపత్రాలను విడుదలచేస్తున్న బీజేపీనాయకులు

ధర్మవరం, మార్చి28, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని ఏప్రిల్ 5,6 తేదీలలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్టు నియోజకవర్గబీజేపీ ఇన్చార్జ్ హరీశేబాబు తెలిపారు. ఈ మేరకు ఈ పోటీలకు సంబంధించి శనివారం ఎన్టీఏ కార్యాలయంలో కరపత్రాలను విడుదలచేశారు. ఈపోటీలు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతికింద రూ.15వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల జట్లు రూ.500 ప్రవేశ రుసుం చెల్లించి తమ పేర్లను ఏప్రిల్ 2వతేదీలోగా నమోదుచేసుకోవాలని ఆయనకోరారు. మరిన్ని వివరాలకు 8074044161, 9182165505 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబుళేశు, బీజేవైఎం స్పోర్ట్స్ సెల్ జిల్లా కన్వీనర్ పామిశెట్టి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి పార్వతినాగప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణానికి ప్రమాణం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మార్చి 28 ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, సుభిక్షమైన, ఆనందకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ పరిశుభ్రత పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం, డీఐఓ డాక్టర్ కె. సురేష్ బాబు, డిప్యూటీ డెమో సి. సుబ్రహ్మణ్యం, ఇన్చార్జ్ ఏఎంఓ లక్ష్మీ నాయక్, సిహెచ్ పి. వన్నప్ప, ఎంపిహెచి పి. నాగరాజు, డిపిఓ గురు రాజేంద్రప్రసాద్, డిఎస్ఓ, డిపిఓ పి. నాగరాజు, ఐడిఎస్వి సుబ్బారావు, టిబి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



స్వచ్ఛ్ ఆంధ్ర నిర్మాణమే ధ్యేయంగా ప్రమాణం చేస్తున్న దృశ్యం

# 10వ తరగతి పరీక్షలను తనిఖీ చేసిన పాఠశాల విద్యాశాఖ జేడీ

-బయోలాజికల్ సైన్సు పరీక్షకు 26 మంది విద్యార్థుల గైర్హాజరు

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో భాగంగా శనివారం జరిగిన బయోలాజికల్ సైన్సు పరీక్షను పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు తనిఖీ చేశారు. తొలుత పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆపై జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఆయన పరీక్షలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కాగా బయోలాజికల్ సైన్సు పరీక్షకు 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్ప తెలిపారు. 5 సెంటర్లలో జరిగిన పరీక్షకు 1,149 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 26 మంది గైర్హాజరు కాగా 1,123 మంది హాజరయ్యారు. స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65073) 250 మంది విద్యార్థులకుగాను ఇద్దరు గైర్హాజరుకాగా 248 మంది హాజరయ్యారు. జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65074) 250 మంది విద్యార్థులకుగాను ఏడుగురు గైర్హాజరుకాగా 243 మంది హాజరయ్యారు. జెడ్పీ బాలికోన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65075) 246 మంది విద్యార్థులకుగాను నలుగురు గైర్హాజరుకాగా 242 మంది హాజరయ్యారు. వివేకానంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ పరీక్షా కేంద్రంలో (కోడ్: 65076) 250 మంది విద్యార్థులకుగాను ఆరుగురు గైర్హాజరుకాగా 244 మంది హాజరయ్యారు. ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పరీక్షా కేంద్రంలో (కోడ్: 65077) 153 మందికిగాను ఏడుగురు గైర్హాజరుకాగా 146 మంది విద్యార్థులు హాజరయ్యారని ఎంఈవో వివరించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- మన వ్యర్థాలు-మన బాధ్యతపై ఉరవకొండలో ర్యాలీ, ప్రతిజ్ఞ



అంబేద్కర్ విగ్రహం కూడలిలో ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీడీవో తదితరులు

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ అన్నారు. ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మన వ్యర్థాలు-మన బాధ్యత అన్న నినాదంతో స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి క్లాక్టవర్ కూడళి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కూడలిలో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరుగా అందిస్తే వాటిని ఎస్డబ్ల్యూపీసీకు చేర్చి వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయడానికి వీలుంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే మన కుటుంబంతోపాటు సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ ఎం.సతీష్కుమార్, పంచాయతీ పరిపాలన అధికారి షేక్ మహమ్మద్ రఫీ, ఎంఈవో హెచ్.ఈశ్వరప్ప, స్వచ్ఛభారత్ మండల కో ఆర్డినేటర్ ఎం.జయప్రకాష్గౌడ్, పంచాయతీ సిబ్బంది, మేస్త్రీలు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

# పుట్టెడు దుఃఖంలోను 10వ తరగతి పరీక్ష రాసిన విద్యార్థి

26న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తల్లి

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త



పరీక్షకు హాజరైన సయ్యద్ సుల్తాన్

తల్లి మరణించిన పుట్టెడు దుఃఖంలోనూ కనేకల్లు మండలం హనకలహల్ గ్రామానికి చెందిన సయ్యద్ సుల్తాన్ అనే విద్యార్థి 10వ తరగతి పరీక్షకు హాజరయ్యాడు. పట్టణంలోని ఏవిఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం జరిగిన బయోలాజికల్ సైన్స్ పరీక్షను రాశాడు. విద్యార్థి సయ్యద్ సుల్తాన్ తల్లి వ్యవసాయ కూలీ హసీనా ఈనెల 26వ తేదీన ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలిసిందే. తల్లి మృతదేహానికి ఒకరోజు ముందు అంత్యక్రియలు నిర్వహించి భరించలేని దుఃఖంలోనూ సయ్యద్ సుల్తాన్ పరీక్షకు హాజరు కావడం విశేషంగా చెప్పాలి. తల్లి తనపై పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్న పట్టుదలతో సదరు విద్యార్థి పరీక్షకు హాజరు కావడంపట్ల అందరూ అభినందిస్తున్నారు.

# జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, మార్చి 28, ప్రభాతవార్త



మొక్కలు నాటుతున్న జెసి భరద్వాజ్

జిల్లాను పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు. శని వారం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పాల్గొని అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చెసారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల నుంచి గ్రామాల వరకు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. కలెక్టరేట్ ఆవరణంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారధి, ఏఓ సక్సేన, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విజయవంతం చేయాలని పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు రవిశంకర్ పిలుపు

పెనుకొండ మార్చి 28 ప్రభాతవార్త



పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు రవిశంకర్

పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుగుతుందని ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులకు

# నేడు మంత్రి సవిత ఆధ్వర్యంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విజయవంతం చేయండి

అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు పిలుపు

పెనుకొండ మార్చి 28 ప్రభాతవార్త



అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు

పట్టణంలోని నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో నేటి ఉదయం 09:30 గంటలకు తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం మంత్రి సవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని అర్బన్ టీడీపీ కన్వీనర్ శ్రీరాములు పిలుపునిచ్చారు. ఉదయం 9:30 గంటలకు మంత్రి పెనుకొండలో ని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. అనంతరం పార్టీ కార్యాలయం జరిగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొనాలని తెలిపారు. ఉదయం 11:00 గంటలకు పట్టణంలోని మెడికల్ కళాశాలకి ఎదురుగా ఉన్న ఎంఐజి లేఔట్ 16 .6 కోట్ల రూపాయల తో జరిగే అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాం అని తెలిపారు. సాయంత్రం 04:00 నుంచి 06:00 గంటల వరకు పార్టీ కార్యాలయంలో ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ ర్యాలీ

పరిగి మార్చి 28( ప్రభాతవార్త):



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు,మండల టీడీపీ నాయకులు

సత్యసాయి జిల్లా పరిగి మండల కేంద్రంలో పంచాయతీరాజ్ శాఖ దీప్తి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర .స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహించి.గ్రామ వీధులలో ర్యాలీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తల పెట్టిన ఈ కార్యక్రమం,రాష్ట్రం దేశం లోనే అత్యంత పరిశుభ్రమైన ఆరోగ్యాకరమైన మరియు సుసంపన్నమైన రాష్ట్రంగా మార్చడం, ఇది పరిశుభ్రత స్థిరమైన అభివృద్ధి వ్యర్తల నిర్వహణ హరిత వాతావరణం మరియు పర్యాటకం గా అభివృద్ధి పౌరుల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచడం పై ద్రుష్టి సారించిందని కొనియాడారు,ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మంత్రి సవిత ఆదేశాల మేరకు పరిగి మండలం కన్వీనర్. ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి . స్టేట్ లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేష్ . జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య సర్పంచ్ బాలాజీ . ఫైన్ మాన్ కమిటీ సభ్యులు సోమప్ప సంజీవరాయప్ప పాల్గొనడం జరిగింది..

# కళ్యాణదుర్గం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లికార్జున ఎన్నిక

ప్రధాన కార్యదర్శిగా బంగి రవి విజయం

కళ్యాణదుర్గం, మార్చి 28 ప్రభాతవార్త:



ఎన్నికలలో విజేతలను అభినందిస్తున్న న్యాయవాదులు

కళ్యాణదుర్గం న్యాయవాదుల సంఘం (బార్ అసోసియేషన్) ఎన్నికలు ఉత్కంఠభరితంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి మల్లికా ర్జున, పార్థసారథి, హరి చక్రవర్తి పోటీ పడగా, ప్రధాన కార్యదర్శి పదవికి బంగి రవి, దబ్బర కృష్ణమూర్తి మధ్య పోటీ జరిగింది. శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ నిర్వహించగా, మొత్తం 50 ఓట్లలో 49 ఓట్లు పోలయ్యాయి. ఓట్ల లెక్కింపులో మల్లికార్జున 11 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి పదవికి బంగి రవి 10 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇతర పదవుల్లో వైస్ ప్రెసిడెంట్గా రామాంజనే యులు, జాయింట్ సెక్రటరీగా హనుమంతరాయుడు, లైబ్రేరియన్గా హనుమంతరాయుడు పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విజేతలను ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ కళ్యాణదుర్గంశాఖ తరపున జిల్లాఉపాధ్యక్షులు కరణం తిప్పేస్వామి, కార్యవర్గ సభ్యులు ఎండి సంజీవప్ప, నాయకులు శ్రీనివాసులు, సీనియర్ న్యాయవాదులు బాలగోపాల్ రెడ్డి, వెంకటేశులు, దేవేంద్ర, హనుమంత రెడ్డి, వి.కృష్ణమూర్తి, సంపత్ కుమార్ తదితరులు అభినందించారు. కళ్యాణ దుర్గం బార్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని విజేతలను కోరారు.

# కడుపునొప్పి తాళలేక వృద్ధురాలు ఆత్మహత్య

గుడిబండ మార్చి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని బిటి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మమ్మ (70) అనే వృద్ధురాలు కడుపు నొప్పి తాళలేక జీవితం పై విరక్తి చెంది కానుగ చెట్టు కు శనివారం ఉదయం 9 గంటల సమయంలో తన చీర కొంగుతో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయిందని,ఆమెకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు సంతానం ఉన్నారని,పెద్ద కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప తెలిపారు.

# నేడు 44 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

రొళ్ల మార్చి 28(ప్రభాతవార్త)

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం44వ వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు మండల టిడిపి కన్వీనర్ ఈరన్న తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పల్లా శ్రీనివాస్ మడకశిర నియోజకవర్గం శాసనసభ్యులు, టీటీడీబోర్డు మెంబర్, జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాలతో నేడు 10పంచాయతీ లలో ప్రతి గ్రామంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ లు , యూనిట్ ఇంచార్జ్ లు ,బూత్ కమిటీ, గ్రామ కమిటీ అధ్యక్షులు,సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆద్వర్యం లో ఉదయం 8 గంటలకు తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి 9 గంటలకు మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పార్టీ జెండా ఆవిష్కరించి 10 గంటలకు మడకశిర నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి ప్రతి ఒక్కరూ పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పదిమంది జూదదారులు అరెస్టు

రొళ్ల మార్చి28(ప్రభాత వార్త):

మండలం లోని కె. బ్యాడిగెరా గ్రామ శివారులో జూదమాడుతున్న పదిమంది ని అదుపులోకి తీసుకొని వారి నుంచి 10,130 రూపాయలు స్వాధీనం చేసుకొనట్లు ఎస్ ఐ గౌతమి తెలిపారు. కె బ్యాడిగేర గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బందితో వెళ్లి స్థావరంపై దాడి చేసి పదిమందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 10130 రూపాయలు తోపాటు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గౌతమి తెలిపారు.

# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రపై ర్యాలీ

అగళి, మార్చి 28 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. మూల మూల విభజన వ్యర్థ రహిత జీవన శైలి అనే అంశంపై ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ విషయంపై బస్టాండ్ ప్రాంతంలో మానవ హారంగా ఏర్పడి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, తహశీల్దారు సుబ్బారావు, ఏఓ రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ ఎంపిడిఓ పద్మ, డిప్యూటీ ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్బాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: గాయత్రి బాయి




అంగన్వాడి పిల్లలకు యూనిఫాంను పంపిణీ చేస్తున్న మాజీ జెడ్పీ మెంబర్ గాయత్రిభాయి

పావగడ, మార్చి 28 ప్రభాతవార్త

నేటి సమాజంలో ప్రతి రంగంలోనూ పోటీ తత్వం నెలకొ న్నదని పోటీ తత్వా న్ని ఎదుర్కోవాలంటే పిల్లలు విద్యావం తులు కావాలని పిల్లల చదువుపై తల్లిదం డ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని మాజీ జెడ్పి మెంబర్ తేజస్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ గాయత్రిభాయి పేర్కొన్నారు. శనివారం పాలవళ్లి గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలోని 70 మంది పిల్లలకు యూనిఫామ్ను తేజస్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఇల్లు మొదటి పాఠశాల అన్నట్టుగా ఎంత పని ఉన్నా పిల్లల కోసం తల్లిదండ్రులు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలని తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచి ఉన్నత విద్యను అభ్యసించే దిశగా తీర్చిదిద్దాలన్నారు. పళవళ్ళి గ్రామపంచాయతీ మాజీ అధ్యక్షుడు దినేష్ కుమార్ మాట్లాడుతూ.. గాయత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజంలో పేదలకు సహాయ పడే గుణాన్ని అలవర్చుకోవాలని చిన్నపిల్లలకు యూనిఫాంను అందించి వారిలో ఐక్యత భావాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తేజస్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ మార్గదర్శి శంకర్మూర్తి, కనుమప్ప, నాగరాజ్, రామకృష్ణ నాయక్, గోపాల్, అంగన్వాడి టీచర్లు రామంజమ్మ, పవిత్రమ్మ, ముత్యాలమ్మ, గుల్జారి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్ల చేత గాయత్రి భాయికి సన్మానం

పావగడ, మార్చి 28 ప్రభాతవార్త



గాయత్రి భాయికి సన్మానం చేస్తున్న దృశ్యం

నాగలమడక హోబిళి పళవళ్ళి గ్రామంలోని మూడు అంగన్వాడి కేంద్రాలలోని 70 మంది పిల్లలకు ఉచితంగా యూనిఫాం, నోట్ పుస్తకాలు, పెన్సిల్లను పంపిణీ చేసినందుకు అంగన్వాడి టీచర్లు తేజస్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సెక్రెటరీ గాయత్రి భాయిని శనివారం సన్మానించారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్కు ఘన సన్మానం



రాష్ట్ర సమాచార కమిషనర్ను సన్మానిస్తున్న న్యాయవాదులు

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త

రాష్ట్ర సమాచార కమిషనర్ గాజుల ఆదెన్నను శనివారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన పట్టణానికి విచ్చేసిన సందర్భంగా పలువురు న్యాయవాదులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. న్యాయవాది వృత్తిలో ఉంటూ ఆర్టీఐ కమిషనర్గా ఎదగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్ న్యాయవాది బిఎస్ కృష్ణారెడ్డి, న్యాయవాదులు భాస్కర్గౌడ్, బాబు, లక్ష్మీపతి, వెంకటరాముడు, బడే సాబ్, తిమ్మారెడ్డి, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న ప్రిన్సిపాల్




ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ హాజరై వ్యర్థరహిత సమాజం అనే అంశం గూర్చి విద్యార్థులకు వివరించారు. ఉత్పన్నమయ్యే వ్యర్థాలను తగ్గించడం తిరిగి ఉపయోగించడం, రీసైక్లింగ్ ద్వారా చెత్తను భూమిలో పాతిపెట్టకుండా, కాల్చకుండా పూర్తి నివారించడంవల్ల పర్యావరణాన్ని పరిరక్షించవచ్చన్నారు. వ్యర్థరహిత జీవనశైలిను అవర్చుకోవాలని తద్వారా భావితరాలకు మెరుగైన భూమిని అందించవచ్చన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు, విద్యార్థులు కలిసికట్టుగా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి శుభ్రమైన పర్యావరణం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార క్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి.ఎన్.మస్తాన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.పరమేష్, అధ్యాపకులు డా॥రాజేష్, డా॥అయ్యన్న, డా॥కృష్ణవేణి, ఆంజనేయులు, డా॥రమేష్బాబు, నీలి వెంకటేశులు, నాగేంద్ర, పీడీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

